www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 25 మార్చి 2024





27న చంద్రబాబు రోడ్ షో..

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రోడ్‌షో ఈనెల 27న నెల్లూరు నగరంలో నిర్వహించనున్నారు. నెల్లూరు రూరల్, నెల్లూరు నగరం నియోజకవర్గాల పరిధిలో ఆరోజు సాయంత్రం 5 గంటలకు నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఎక్కడ వరకు అనే విషయం రోడ్ మ్యాప్ సిద్ధం చేసే పనిలో నేతలు నిమగ్నమయ్యారు. రోడ్‌షోను భారీగా నిర్వహించాలని ఆపార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు.



నారా చంద్రబాబు నాయుడు

టిడిపి కొత్త అభ్యర్థులకు చిక్కులు..!

నేతలతో కుదరని సయోధ్య - నాలుగు చోట్ల ఇదే పరిస్థితి

తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో యువతను, కొత్తవారిని పోత్సహించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో నాలుగు చోట్ల కొత్త వారికి అవకాశం ఇచ్చారు. ఇది నిజంగా సాహసమే. కందుకూరు, ఉదయగిరి, కోవూరు, కావలి నియోజకవర్గాల్లో టికెట్ దక్కించుకున్న వ్యక్తులు, అక్కడ నేతల మధ్య సయోధ్య కుదిరినట్లు కనిపించడం లేదు. ఎవరికి వారేగా ఉంటున్నారని తెలుస్తోంది. ఇది టిడిపి నేతల్లో కలవర పెడుతోంది. పార్టీకి విజయావకాశాలున్నయని చెబుతున్నా నేతలకు అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య నెలకున్న గ్యాప్‌ను భర్తి చేయడంలో వెనుకపడ్డారని ఆ పార్టీనేతలంటున్నారు. అభ్యర్థులు నేతలను కలిసి సహకారం కోరితే " మాకేంటి" అంటారనే దూరం జరుగుతున్నారనే ప్రచారం సాగుతొంది.



ఇంటూరి నాగేశ్వరరావు



కావ్య కృష్ణారెడ్డి



కాకర్ల సురేష్



వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

టిడిపిలో కొత్త అభ్యర్థులకు చిక్కులు కనిపిస్తున్నాయి. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ లేని విధంగా సుదీర్ఘ చర్చల తర్వాత కొత్త వారికి అవకాశం కల్పించారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో సీనియర్లను పక్కన పెట్టి కొత్తవారికి అవకాశం కల్పించారు. యువతకు, ఎన్ఆర్‌ఐలు, గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్ ఇస్తున్నామని చెబుతున్నా స్థానికంగా నేతల మధ్య సయోధ్య సమస్యగా మారింది. ఉదయగిరి నియోజకవర్గంలో సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావును పక్కన పెట్టి, ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌కు అవకాశం కల్పించారు. తొలుత అలకబూనిన రామారావు తర్వాత కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ఇప్పటి వరకు ఆ నియోజకవర్గంలో సమన్వయసమావేశం జరగలేదని తెలుస్తోంది. సురేష్ నియోజవర్గంలోని మండల స్థాయి నేతలతోనూ మాట్లాడలేదనే విమర్శలున్నాయి. రామారావు నియోజకవర్గానికి రాకుండా తూతూ మంత్రంగా ప్రచారం సాగుతుందని ఆపార్టీ నేతలంటున్నారు. కేవలం సోషల్ మీడియాలో ప్రచారం తప్ప నేతలు, కార్యకర్తలను కలుపుకుపోవడం లేదనే ఆపార్టీ అధిస్టానికి ఫిర్యాదు అందినట్లు సమాచారం. టికెట్ వచ్చే వరకు ఒకలా, ఇప్పుడు మరోలా వ్యవహరి స్తున్నారని పార్టీ నేతలు, కార్యకర్తలను కలుపుకు పోవడం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. కందుకూరు నియోజకవర్గంలోనూ ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని సమాచారం. ఇక్కడ సీనియర్ నాయకులు దివి శివరాం, పోతుల రామరావు, ఇంటూరి రాజేష్ కలిసి రావడం లేదనే తెలుస్తోంది. ఇంటూరి నాగేశ్వరరావు టికెట్ తెచ్చుకున్నా సీనియర్ నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసుకుపోవడంలోనూ చిక్కులున్నట్లు ఆపార్టీ నేతలంటున్నారు. రాజేష్‌తో సయోధ్య కుదిరిందా అంటే అనుమానమే అంటున్నారు. సీనియర్ నేతను కలవకుండా, కేవలం కొందరితోనే విజయం సాధిస్తామని నమ్మకం సరైందని కాదని ఆపార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. టికెట్ తెచ్చుకున్న తర్వాత సీనియర్లను కలుపుకుపోవడం లేదని చెబుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే పార్టీ విజయానికి నష్టం తెచ్చి పడుతుందని పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కోవూరు టికెట్ విషయంలో చివరి వరకు పోరాడిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఒడిపోయారు. ఇండిపెండెంట్‌గా పోటీచేస్తామని చెప్పినా తర్వాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. కలిసి పనిచేస్తామని చెబుతున్నా వేమిరెడ్డి మాత్రం తన సొంత కార్యచరణ చేసుకుంటున్నారు. నియోజకవర్గంలోని ముఖ్యనేతలను వేమిరెడ్డి తనవైపు తిప్పుకుంటున్నారు. పోలంరెడ్డికి వ్యతిరేక గ్రూపు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి మద్దతు ప్రకటించి తిరుగుతున్నారు. ప్రతి రోజులు కోవూరు ప్రాంతం నుంచి వచ్చి ఆమెను కలిసి మద్దతు చెబుతున్నారు. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మద్దతి ఇస్తామని చెబుతున్నా అందుకు అనుగుణంగా పనిచేయడం లేదని ఆరోప ణలున్నాయి. కావలి నియోజకవర్గంలో కావ్య కృష్ణారెడ్డి టికెట్ వచ్చే వరకు ఒకలా , ఇప్పుడు మరోలా ఉన్నారని పార్టీ నేతలంటున్నారు. ఇప్పటికే ఆయనకు వ్యతిరేకంగా పసుపులేని సుధాకర్‌రెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పోటీకి సిద్ధపడుతున్నారు. ఇక్కడ పార్టీకి పెద్ద నష్టం జరిగేలా ఉందని ఆపార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. మిగిలిన నేతలు,కార్యకర్తలను కలుపుకుపోవడానికి చొరవ చూపడం లేదని విమర్శలున్నాయి. నాలుగు నియోజ కవర్గాల్లో కొత్తగా టికెట్ వచ్చిన నేతలు అందరినీ కలుపుకుపోడానికి వెనుకపడ్డారనే ఆపార్టీనేత లంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.



మాట్లాడుతున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అగ్రికల్చర్ మార్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటరత్నం, ఎపీజిఇఫ్(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్) జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఓ ప్రయివేట్ భవనంలో అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాయకులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం మార్కెటింగ్ ఉద్యోగుల జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులును ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. ఎపిజిఇఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ దేవి రెడ్డి రమణారెడ్డి,వైస్ చైర్మన్ నవీన్ కుమార్, మార్కెటింగ్ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవ సహాయం, రియాజ్, జిల్లా అధ్యక్షులు సుబ్బారావు, సెక్రటరీ రామాంజనేయులు ఉన్నారు.

డ్రగ్స్‌తో మాకు సంబంధం లేదు..

టిడిపి నేతల హస్తముంది - ఎంపి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

విశాఖపట్నం డ్రగ్స్ కేసులో వైసిపికి ఎలాంటి సంబంధం లేదని ఎంపి, నెల్లూరు వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రెజిల్‌లో ఎన్నికలు జరిగినప్పుడు, అక్కడ ఎన్నికైన ప్రభుత్వానికి వైసిపి పార్లమెంట్ ఫ్లోర్ లీడర్‌గా శుభాకాంక్షలు చెప్పానని, దీనికి వైజాగ్‌కు వచ్చిన డ్రగ్స్‌కు ఏమి సంబంధముందని ప్రశ్నించారు. టిడిపి నేతల ప్రమేయం ఉందని అనుమానం ఉందన్నారు. సిబిఐ విచారణ అనంతరం ఎవరి ప్రమేయం ఏమిటో బయట కొస్తుందన్నారు. టిడిపి నాయకులకు నెల్లూరు జిల్లాలో ఎంపి, ఎంఎల్‌ఎ అభ్యర్థులు లేకనే వైసిపి నుంచి తీసుకెళ్లారన్నారు. నెల్లూరు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ, ఎంపి స్థానం నుంచి విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. అరబిందో ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో టిడిపి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారని, గత ఎన్నికల్లో ఎంత తీసుకున్నారో తన వద్ద లెక్కలున్నాయన్నారు. అధికారపార్టీకి ఒక్క రూపాయి ఇస్తే, ప్రతిపక్షాలకు కనీసం పావలా అయినా వ్యాపారులు బాండ్ల రూపంలో ఇస్తారన్నారు. దీనిని రాజకీయం చేయడం సరికాదన్నారు. తనకు విశాఖపట్నంలో ఓటు ఉందని , దానిని నెల్లూరుకు మార్చు కుంటానని, భవిష్యత్తులో తన సొంత ప్రాంతమైన నెల్లూరులోనే ఇల్లు నిర్మించుకుంటానన్నారు. సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ నుండి వంద మంది కార్యకర్తలు ఆయన సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి విజయసాయిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

'రెడ్‌క్రాస్'కు విరాళం

ప్రజాశక్తి -నెల్లూరు

తలసేమియా ప్రాజెక్టు అభివద్ధి కోసం డిపి గోల్డు ప్రయివేట్ లిమిటెడ్ యాజమాన్యం రూ. 25 లక్షల చెక్‌ను రెడ్ క్రాస్ చైర్మన్ చైర్మన్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు. నగరంలోని రెడ్ క్రాస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు చెక్కును ఆయనకు అందజేశారు. పరపతి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే జిల్లా రెడ్ క్రాస్ అత్యుత్తమ సేవల అందిస్తుందని కొనియాడారు. ప్రపంచంలోనే నెల్లూరు రెడ్ క్రాస్ హాస్పిటల్ సేవల పరంగా మంచి గుర్తింపు పొందిందన్నారు. తల సేమియా బాధితులకు సేవలు అందించే లక్ష్యంతో కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, దాసరి రాజేంద్రప్రసాద్, రవి ప్రకాష్, జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు నేతాజీ సుబ్బా రెడ్డి, యడవల్లి సురేష్, ట్రెజరర్ సురేష్ కుమార్ జైన్, శ్రీహరి రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, గుణపాటి ప్రసాద్,డాక్టర్ లక్ష్మి, సీత, ప్యూర్ స్మైల్ పర్వీన్ ఉన్నారు.



చెక్కు ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని పలు వార్డులకు చెందిన వాల్మీకి సామాజిక వర్గం నేతలు ఆదివారంవైసిపిని వీడి టిడిపిలో చేరారు. నలబోతుల మురళి, జల్లి రంగస్వామి, పాలేటి హైమావతి ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కషి చేయాలని సూచించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు పాల్గొన్నారు.



బుర్రాను సన్మానిస్తున్న దృశ్యం

ముస్లిముల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను పట్టణంలోని సచివాలయంలోని యర్రగుంట పాలెం , పోతురాజు మిట్ట ముస్లిం సోదర, సోదరిమణులు బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు మేలు చేసిన తండ్రి కొడుకులు వైయస్ రాజశేఖరరెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. ముస్లీం మైనారిటీ వర్గాల ప్రజలకు పరిపాలనలో ప్రాతినిధ్యం కల్పించిన ఘనత వారిదే అని అన్నారు. మైనార్టీలకు విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లు కల్పించి అమలు చేసిన వారు, ప్రతి పథకంలో ముస్లిం మహిళలకు పెద్దపీట వేశారు. ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసి స్వంత ఇంటి కల సాకారం చేశారన్నారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ షేక్ కరిమూన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

కార్యకర్తలకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గం సోషల్ మీడియా సభ్యులతో ఆదివారం కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఐ.టి. వింగ్ సెక్రెటరీ పూసపాటి జగన్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ చిట్యాల సురేష్ బాబు, కో కన్వీనర్లు అయూబ్ ఖాన్ పఠాన్, ఆలూరి రవి, తిరుపతి రెడ్డి, మధన్ మోహన్ రెడ్డి, మండల కన్వీనర్లు కుందూరు ప్రవీణ్ రెడ్డి, కరేటి కిరణ్ కుమార్, బందేల మాల్యాద్రి, కిలారి సంతోష్, తోకల మహేష్ మండల స్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు అందరూ హాజరయ్యారు.

కోవూరు రాజకీయ దుమారం..!

ప్రసన్నపై టిడిపి నేతలు ఫైర్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

కోవూరులో రాజకీయ వేడి ఎక్కింది. ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని విమర్శించారు. దీనిపై టిడిపి నేతలు భగ్గు మన్నారు. నగరంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నేత రూప్‌కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. కోటంరెడ్డి మాట్లాడుతూ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి తనకు వరుసకు సోదరి అయిన ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది ఏమాత్రం సరైన పద్ధతి కాదన్నారు. ఇటీవల కోవూరు వేమిరెడ్డి దంపతులను తీసుకొళ్లి ఆది దంపతులు అని సన్మానం చేసిన ఆయనకు ఇప్పుడు వేమిరెడ్డి దంపతులు అలా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటూ తాము తీవ్రంగా స్పందిస్తామన్నారు. కష్టపడి సంపాదించిన డబ్బుతోనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. మంచి, చెడులు మరిచి ప్రసన్న కుమార్‌రెడ్డి మాట్లాడడం మంచి సాంప్ర దాయం కాదన్నారు. విజయసాయిరెడ్డి తన ఎంపి పదవికి రాజీనామా చేసి, నెల్లూరు నుంచి పోటీచేయాలన్నారు. గెలుస్తామని నమ్మకం ఉంటే ఆయన రాజీనామా చేయాలన్నారు. జగన్ మోహన్‌రెడ్డికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మధ్య ఉన్న మంచి సంబంధాలను దెబ్బ తీయాలనే కొందరు వ్యక్తులు కుయుక్తులు పన్నారన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి విజయసాయిరెడ్డిని విశాఖ పట్నం నుంచి తరిమేస్తే ఇక్కడకు వచ్చారన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికా రంలోకి రాదని తెలిసి, ఆయన తన అల్లుడు ద్వారా బిజెపికి రూ 50 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. రూ 150 కోట్లతో విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి ప్యాలెస్ కడుతున్నారన్నారు.' వీరు ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలని , అలా కాకుండా వేమిరెడ్డి దంపతులపై విమర్శలు చేస్తే తాము తిప్పికొడుతామని హెచ్చరించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

'ప్రకాశం' విద్యార్థుల విజ్ఞాన యాత్ర

ప్రజాశక్తి-కందుకూరు

దేశ వ్యవసాయ రంగంలో ఆర్థిక సామాజికంగా కీలకం కానున్న పాడి పరిశ్రమ సందర్శన తమ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఇంజినీరింగ్ విద్యార్థులు ముక్తకంఠంతో చెప్పారు .ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఈ.సీ.ఈ, కంప్యూటర్ సైన్సు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఈ.ఈ.ఈ విద్యార్థులు శనివారం చేబ్రోలు మండలం లోని వడ్లమూడి లో ఉన్న సంగం డెయిరీను సందర్శించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. సందర్శనకు అనుమతి మంజూరు చేసిన డెయిరీ హెచ్.ఆర్ మేనేజర్ బాలాజీకి రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. రామయ్య. ఇంజినీరింగ్ విద్యార్థులను భిన్నంగా సంగం పాల డైరీ సందర్శన ఏర్పాటు చేయడం ప్రకాశం కళాశాల సామాజిక దృక్పథానికి నిదర్శనం అని బాలాజీ కొనియాడారు. దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి పాల ఉత్పత్తిదారుల కోసం తన జీవితకాలంలో పోరాడి ట్రస్ట్ ఏర్పాటు చేసి సంగం డెయిరీ విజయానికి బాటలు వేశారని సంగం డెయిరీ చరిత్రను హెచ్. ఆర్ విభాగ ఉద్యోగి ఎం సతీష్ విద్యార్థులతో పంచుకున్నారు. సంగం డెయిరీ లో పాలు పాల ఉత్పత్తులను సేకరించడం, అప్పగించడం, ప్రాసెసింగ్ చేయడం, సంరక్షించడం, ప్యాకింగ్ చేయడం, మార్కెటింగ్ చేయడం, విక్రయించడం, ఎగుమతి చేయడంలో కంపెనీ అనుసరించే పద్ధతులను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని వడ్లమూడిలో యూనిట్ రోజుకు 8 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉండటం. వివిధ రకాల పశువుల మేతలు, ఇంధన నూనెలు, విత్తనాలతో కూడా వ్యాపారం చేయడం వంటి ప్రత్యేకతలు కలిగిన డెయిరీని సందర్శించడం విద్యార్థులకు ఉపయుక్తంగా ఉందని తెలిపారు. ప్రపంచ ఆహార వ్యవస్థలో ముఖ్యమైన భాగం పాలు, గ్రామీణ ప్రాంతాల స్థిరత్వంలో కీలక పాత్ర పోషించే పాల డైరీల సందర్శన తో ఇంజనీరింగ్ విద్యార్థులలో సామాజిక జ్ఞాన అవగాహన కల్గుతుందని కళాశాల డైరక్టర్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ వ్యక్త పరిచారు. ఇంజనీరింగ్ విద్యతో పాటు సమాజ భాద్యతను విద్యార్థులో పెంపొం దించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం తమ కళాశాల కర్తవ్యం అని శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు డెయిరీ సందర్శనతో పాటు కోటప్పకొండ లో వెలిసిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆలయానికి సందర్శించారు.డైరీ సందర్శనలో విద్యార్థులతో పాటు కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గురు శేషు, సులోచన, సుధారాణి శైలజ పాల్గొన్నారు.



విహార యాత్రలో ఉన్న ప్రకాశం విద్యార్థులు

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని నరసాపురంలో విద్యుత్ షాక్ తగిలి పరుసు రాజేష్ (38) దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం వేకువజామున జరిగింది. నరసాపురం గ్రామానికి చెందిన రాజేష్ బహిర్భూమి కోసం సమీపంలో ఉన్న శ్మశానం దగ్గర వెళ్లాడు. అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలించిన ఎర్త్ వైర్ కి తగలడంతో షాక్‌తగిలి మృతిచెందాడు. కొందరు గ్రామస్తులు కింద పడి ఉన్న రాజేష్‌ని గమనించి వారి బంధువులకి తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న బంధువులు విద్యుత్ షాక్ గురి అయినట్లు గుర్తించి స్థానిక సచివాలయం అధికారులకు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలియజేసిన పోలీసులు కేసు నమోదు చేశారు.



ఇంటింటి ప్రచారంలో రాజేష్

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి ఉలవపాడు : మండలంలోని కరేడు లో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ కు ప్రజలు ఘన స్వాగతం పలికారు.. ఆదివారం కరేడు శ్రీకష్ణుడు మందిరంలో ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు హారతులు పట్టారు. కార్యకర్తలు, అభి మానులు భారీగా తరలివచ్చారు. వెంకయ్య ,మాచిరాజు రాంబాబు పాల్గొన్నారు.

రమణారెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏనుగు రమణారెడ్డి ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం ఈ మేరకు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. విజయవాడలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించామని, ఈ సమావేశంలో అసోసియేషన్‌లో ఖాళీ ఏర్పడిన రాష్ట్ర కార్యవర్గ పదవులకు, కో ఆప్షన్ ద్వారా భర్తీ చేశామన్నారు. ఈ క్రమంలో జిల్లా ఏపిజిఈఏ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఏనుగు రమణా రెడ్డి జిల్లా ఉద్యోగులపట్ల చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ వారికి రాష్ట్ర కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఏ.రమణారెడ్డిని రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాసులు రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభినందించారు.



గుండె వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలులోని సూపర్ స్పెషాలిటీ హాసిప్పటల్ ఉపాస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కందుకూరు సీతారామ కళ్యాణ మండపంలో ఆదివారం ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చివుకుల శ్రీధర్ గుండె జబ్బుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. గుండె పని చేసే తీరును, గుండె సంబంధిత వ్యాధులపై సందేహాలను కార్యక్రమానికి విచ్చేసిన వారికి నివృత్తి చేవారు. . ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ మంచి జీవన శైలితో గుండె జబ్బులను నిరోధించవచ్చనన్నారు. మంచి ఆహారం తీసుకొనుట, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల శారీరక మానసిక ఒత్తిడి ఎక్కువ గురికాకుండా ఉండటం వల్ల గుండె సంబంధిత వ్యాధులను చాలావరకు నిరోధించవచ్చన్నారు.కుటుంబంలో గుండె సమస్యలు ఉన్నవారు,షుగర్, బిబిలు ఉన్నవారు గుండె సంబంధిత వ్యాధులు త్వరగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వారు ఎల్లప్పుడూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శ్రీధర్ సూచించారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్, కీ హెూల్ సర్జన్, ఆర్తో డాక్టర్ ప్రకాష్ చవల మాట్లాడుతూ త్వరలో కందుకూరు పట్టణంలో ఉపాస్ కార్డియాలజీ సేవలందిస్తామని తెలిపారు. ఉపాస్ హాస్పిటల్ కేవలం వ్యాపార దక్పథంతోనే కాకుండా వాసవి క్లబ్బుల ద్వారా, లైన్స్ క్లబ్బుల ద్వారా, ఆర్యవైశ్య సంఘాల ద్వారా ఎన్నో సేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జున మాట్లాడుతూ ప్రజల ద్వారా మనం సంపాదించిన దాంట్లో కొంత ప్రజాసేవకు విని యోగించడం మన ధర్మం అన్నారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ ను, డాక్టర్ ప్రకాష్ ను, డాక్టర్ మల్లికార్జునరావును సుకుమార్ గుప్తా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మలినేని గ్రూప్స్ చైర్మన్ మలినేని లక్ష్మయ్య, విపిజి జువెలరీ యజమాని వేముల సుకుమార్ గుప్తా, శ్రీ కోదండ రామాలయం ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు చీదెళ్ల వేణుగోపాలరావు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, కోటపాటి నారాయణరావు, మలినేని ఎం బి ఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, ఇస్కాల మధు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రంలో పాల్గొన్న డాక్టర్ శ్రీధర్

టిడిపిలో చేరికలు



ప్రజాశక్తి-కావలి

మండలంలోని అన్నగారిపాలెంలో వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు జరిగాయి. శనివారం రాత్రి కావలి పట్టణ టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ అధ్యక్షతన కావలి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పులి రమేష్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పులి నారాయణ, తాతా శ్రీను, పొన్నగంటి అంకయ్య, పొంకం ప్రసాద్ తోపాటు 50 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగు దేశం గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పులి సుధాకర్, పులి వేణు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీను, పెద్ద ఎత్తున మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్ : ఇందుకూరుపేట మండలంలోని సోమరాజుపల్లి గ్రామసర్పంచ్ దేవిరెడ్డి భాగ్యలక్ష్మి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులు ఆదివారం వైసిపిని వీడి వేమిరెడ్డి దంపతుల సమక్షంలో 400 మందితో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కోవూరు టిడిపి అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు ఇరువురు పార్టీ కండువాలు కప్పి గ్రామస్థులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డికి ధనదాహం తప్ప నిజమైన కార్యకర్తలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కోవూరు టిడిపి అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రవీందర్‌రెడ్డి, సోమరాజుపల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి వార్డు మెంబర్

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ వార్డు మెంబర్ కాకాణి రమేష్ ఆదివారం బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అభివృద్ధి కుంటుపడిందని, గత ఐదేళ్ల పరిపాలనలో పంచాయతీల్లో ఒక అభివృద్ధి చేసిన దాఖలు లేవని, అభివృద్ధి కోసం పంచాయతీ ప్రెసిడెంట్లు, వార్డు మెంబర్లు టిడిలో చేరుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి కొన్ని అభివృద్ధిలో ముందుకు నడుద్దామని తెలిపారు. పార్టీలో నూతనంగా చేరిన ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తును పార్టీ ఇస్తుందని పార్టీ గెలుపు సమిష్టిగా కృషి చేసి పార్టీని గెలుచుకుందామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడి హర్ష, టిడిపి నాయకులు తదితరులున్నారు.



వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక 22వ వార్డులో గత మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం గెలుపునకు కీలకంగా పనిచేసిన సీనియర్ ద్వితీయశ్రేణి నాయకుడు, మైనార్టీల ఓట్ బ్యాంక్‌లో పట్టు ఉన్న షేక్ ఇమ్రాన్ ఆదివారం టిడిపి నుంచి వైసిపిలో చేరారు. ఆ వార్డుకు చెందిన మాజీకౌన్సిలర్, సీనియర్ వైసిపి నాయకుడు గంధం ప్రసన్నాంజనేయులు చొరవతో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కలిసిన ఇమ్రాన్ కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జగనన్న ప్రభుత్వం ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీ వర్గాలకు ఇస్తున్న ప్రాధాన్యత తమను ఆకర్షించిందని ఇమ్రాన్ తెలిపారు. టిడిపిలో ఎన్నో ఏళ్లుగా పనిచేసిన గుర్తింపు లేదని, అక్కడంతా కూటములు పెత్తందారులదే హవా నడుస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి తామూ పార్టీలో వార్డులో సముచిత గౌరవం కల్పిస్తామని ఈ సందర్భంగా ఎంఎల్ఎ వెల్లడించారు. 22వ వార్డులో ఇమ్రాన్ అక్కడ టిడిపి నాయకుడు, పట్టణ నేత మలిశెట్టి వెంకటేశ్వర్లుకు కుడిభుజం లాంటి చిన్ని అనే మాజీ కౌన్సిలర్ గెలుపునకు కీలకమైన నాయకుడుగా గుర్తింపు పొందడం జరిగింది. ఇతని రాకతో ఆ ప్రాంతంలో వైసిపి తిరుగులేని బాటపట్టయిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.




పసుపులేటి గూటికి టిడిపి నేతలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్‌కు మరింత బలం పెరుగుతోంది. ఇప్పటికే అధికార, విపక్ష పార్టీల నుంచి పలువురు నేతలు పసుపులేటిని కలిసి తమ మద్దతు ప్రకటిస్తున్నారు. తాజాగా కావలి మండలం కొత్తపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత పాటిబండ్ల కృష్ణయ్య టిడిపికి రాజీనామా చేసి కావలి స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో గడిచిన పదేళ్లుగా తాము చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చూసి తమకు స్వచ్ఛందంగా వచ్చి నేతలు, ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తాము గెలుపొందాక రూ.150 కోట్ల సొంత నిధులతో కావలిని అభివృద్ధి చేసుకుంటామన్నారు. తనపై నమ్మకం పెట్టుకొని వస్తున్న ప్రతి ఒక్కరికీ సాదరస్వాగతం పలుకుతున్నామన్నారు. కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు, కావలి మండలం ఇన్‌ఛార్జి షేక్ బాబు, శ్రీను, దావులూరి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-సీతారామపురం : ఎండ తీవ్రతలు అధికమవుతున్న దృష్ట్యా మండల టిడిపి నాయకుడు చింతం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం పొలంగారిపల్లి గ్రామం నుండి సిద్ధేశ్వరం వెళ్లే మార్గం వద్ద చలివేంద్రాన్ని మండల టిడిపి నాయకులు ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ ఎండలు ఎక్కువవుతున్న సందర్భంగా ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకుని చింతం శ్రీనివాసులు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని సిద్ధేశ్వర మార్గంలో నిత్యం వందలాది మంది ప్రయాణాలు చేస్తుంటారని అటువంటి వారికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, వెంగలశెట్టి వెంకటేశ్వర్లు, నెలటూరి జాషువా, నేలటూరి అబ్రహం, రమణారెడ్డి, తురకా వెంకటేశ్వర్లు, సుమన్, రాజేష్, రఘు, కిరణ్, విజయ్ పాల్గొన్నారు.



బిసి నాయకులతో సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల బిసి నాయకులతో మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి తన నివాసం మండల బిసి నాయకులతో మన్నేటి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీలో బిసిలు కీలక పాత్ర పోషించారని బిసిలకు రాజ్యాధికారం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి పార్టీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. టిడిపికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రమాదం

ప్రజాశక్తి-కావలి

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల స్థిరాస్తులను లాగేసుకునేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లాండ్ టైట్లింగ్ యాక్టు చాలా ప్రమాదకరమైన చట్టమన్నారు. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే రానున్న రోజుల్లో ఎవరి ఆస్తి ఎవరి చేతిల్లో ఉంటుందో తెలియని పరిస్థితి ఉంటుందన్నారు. ప్రజల ఆస్తిహక్కును కాలరాస్తారన్నారు. భూవివాదంలో 553 సివిల్ కోర్టుల అధికారాలను చట్టంలోని సెక్షన్ 38 నిషేధిస్తుందన్నారు. ఏ వ్యక్తినైనా లాండ్ టైటిల్ ఆఫీసర్‌గా నియమించవచ్చని సెక్షన్ 5(1) పేర్కొంటోందన్నారు. రెవెన్యూ రికార్డుల్లో భూ యజమాని పేరు మార్పు చేయాలంటే వారికి నోటీసు ఇచ్చే సెక్షన్ లేదన్నారు. సివిల్ జడ్జీల అధికారాలను రెవెన్యూ అధికారులకు కల్పించారన్నారు.



మాట్లాడుతున్న కావ్యక్రిష్ణారెడ్డి

అంటే కేసు రాసే పోలీసే తీర్పు కూడా ఇస్తాడని అర్థం చేసుకోవాలన్నారు. జగన్ రెడ్డి చట్టం భారత వారసత్వ చట్టం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 246, 300లకు విరుద్ధమన్నారు. భూ యాజమాన్య హక్కుల ను రెవెన్యూ అధికారులు నిర్ణయించ కూడదన్న సుప్రీంకోర్టు తీర్పుకు ఇది విరుద్ధమన్నారు. ఏ రాష్ట్రమూ ఇంతటి ప్రమాదకర చట్టం చేయలేదన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు 10, 13, 14, 15, 25, 34, 46 రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ చట్టాన్ని అమలులోకి తెస్తూ జారీచేసిన జిఒ 512ను ఎందుకు రహస్యంగా ఉంచారని ప్రశ్నించారు. భూవివాదాల సత్వర పరిష్కారానికి కోర్టులు, జడ్జీల సంఖ్య పెంచాలి గానీ ఇలా పెనం నుంచి పొయ్యిలో ఎందుకు తోస్తున్నారన్నారు. పౌరుల భూ హక్కులను సివిల్ కోర్టులు రక్షిస్తున్నాయని, కోర్టుల రక్షణను తొలగించ డానికే రెవెన్యూ అధికారులకు సివిల్ కోర్టు అధికారాలను కట్టబెడుతూ ఈ చట్టం తెచ్చారన్నారు. భూ కబ్జాదారులకు వరంగా ఈ చట్టం మారు తుందన్నారు. కోర్టుల అధికారాలు లాగేసి అధికారులకే హక్కుల నిర్ణయాధికారం కట్టబెట్టడం జగన్‌రెడ్డి పెత్తందారీతనానికి నిదర్శనమని తెలిపారు. ప్రజల స్థిరాస్తులతో పాటు ప్రభుత్వ, దేవాలయాల భూములకు భద్రత లేకుండా పోతుందన్నారు. జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించక పోతే, ప్రజల ఆస్తులు ఉండవన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, నియోజకవర్గ జనసేన అధికార ప్రతినిధి మన్నెపల్లి రిషికేష్, తదితరులు పాల్గొన్నారు.

'కావలి'లో దుర్మార్గపు పాలన

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలోని దుర్మార్గపు పాలనను తరిమి కొట్టి, ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి టిడిపి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని 34వ వార్డులో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ అధ్యక్షతన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి పట్టణ 34వ వార్డుకు చెందిన కాపు నేత, వైసిపి నాయకుడు ఊసా వెంకట్రావు, అలాగే 28, 30 వార్డులకు చెందిన వైసిపి నేత ఎన్ఎంకె నాయుడు సొంతగూటికి చేరుకున్నారు. 35వ వార్డుకు చెందిన పలువురు ముస్లిములు కొమర రమణయ్య, చిట్టిపల్లి మనోహర్, కుంచాల ప్రేమ్‌కుమార్, షేక్.నాగూర్ వలీ ఆధ్వర్యంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావ్య క్రిష్ణారెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలిలో అరాచక పాలన నడుస్తుందని, అక్రమాలకు,



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

దోపిడీలకు నిలయంగా మారిందన్నారు. గత ఐదేళ్లుగా కావలిలో అభివృద్ధి లేదని, టిడిపి చేసిన అభివృద్ధి తప్ప కావలిలో మరేమీ కనపడటం లేదన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు తప్ప మరేమీ లేదన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేసే ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, రహీం, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాలిశెట్టి, ఏగూరి చంద్రశేఖర్, తిరువీధి ప్రసాద్, శానం హరి, దేవరకొండ శ్రీనివాసరావు, కావేటి చిన్నకోటయ్య, కావేటి శివకుమార్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

క్షయ నిర్మూలనకు అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆదివారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి దిగు ఊరు మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకున్న ర్యాలీ బస్టాండ్ సెంటర్లో టి.బి. నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడిన వైద్య ఆరోగ్య సిబ్బంది క్షయ వ్యాధి నిర్మూలనపై డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ శ్రావణి విశదీకరించారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం అత్యంత విలువైన టి.బి. నిర్ధారణ (గళ్ళె) ట్రూనాట్ పరీక్షలు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉందని మండల కేంద్రంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టిబి బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సిహెచ్ఒ, పిహెచ్ఎన్, ఎంపి హెచ్ఇఒ, ఎంపిహెచ్‌వి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరిలో మేకపాటి పర్యటన

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక పట్టణంలోని నాగులబావి స్ట్రీట్, చాకలి వీధి, గొల్లపాలెం, తదితర వీధుల్లో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదివారం గడపగడప పర్యటన విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన పథకాలు ప్రతి గడపలు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రతి గడపకు లక్ష నుండి 10 లక్షల వరకు నగదు అందినట్లు వారు సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇలాంటి నాయకున్ని గెలిపించుకోవడం తమ బాధ్యతని చెప్పడం సంతోషంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలో 50వేలు పైబడి ఉదయగిరి మండలంలో 9వేలు పైచిలుకు మెజార్టీ రావడం ఖాయమన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం ప్రారంభించి కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసిలు అంబటి భాస్కర్ రెడ్డి, గొల్లపల్లి తిరుపతయ్య, సర్పంచులు గౌస్ మొహిద్దీన్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని, నాయకులు జై సింహా, ఆక్కుల రెడ్డి, రియాజ్, శ్రీనివాసులు రెడ్డి, వెంగల్‌రెడ్డి, అశోక్‌కుమార్, పెంచలయ్య పాల్గొన్నారు.

ఘనంగా 'మట్టల ఆదివారం'

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ సంఘం పాస్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రాజ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం సండే స్కూల్ టీచర్ వడ్లపల్లి వెంకటేష్ సండే స్కూల్ పిల్లలతో ఈతమట్టలను చూపుతూ పురవీధులలో దేవుని సువార్త ప్రకటించారు. కార్యక్రమంలో సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

దళితులను చంపి డోర్ డెలివరీ ఇచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జగనన్న రాజ్యంలో దళితులపై అత్యాచారాలు కొనసాగుతున్నాయని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. ఆదివారం బోగోలు బజాజ్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి అంబేద్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ దళితుడైన సుధాకర్ అనే అతను చిత్తూరు జిల్లా పాచిగుంట దళితవాడకు చెందిన వాడు కాగా సుధాకర్‌ను గ్రావెల్ మాఫియా నాగరాజు ఉదయాన్నే ఇంటి నుండి తీసుకొని వెళ్లి సాయంత్రానికి చంపి దళితవాడకు శవాన్ని ముక్కలు చేసి ఇచ్చినారని తెలిపారు. అత్యంత దారుణంగా చంపి జగనన్న రాజ్యంలో డోర్ డెలవరీ ఇవ్వడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో 607మంది దళతులను ఈ విధంగా చంపి డోర్ డెలవరీ ఇచ్చారని తెలిపారు. ఒంటిమిట్టలో రెవెన్యూ వారి చేతిలో మోసపోయి మాధవరం గ్రామానికి చెందిన పాలసుబ్బారావు, పద్మావతి, కుమార్తె వినయ్ ముగ్గురు కూడా వారికి సంబంధించి ఆస్థి వేరేవారి పేర్లపై రాయడం వల్ల ముగ్గురు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో కలెక్టర్ ఎన్ని సంతకాలు పెట్టినా తహశీల్దార్లు ఒక అడంగల్ ఇవ్వడం కానీ, పాసుబుక్‌లు కానీ, భూ పంపిణీ చేపట్టలేదన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

జగనన్న రాజ్యంలో బడుగువర్గాల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకొన్న పొలాలు, స్థలాలు రక్షించలేకుండా ఉన్నారన్నారు. కావలిలో బుడంగుంట దగ్గర ఇరిగేషన్ అధికారి పర్మిషన్ ఇచ్చారని, వందల ట్రక్కులు గిరిజనులకు నిద్రలేకుండా కాలనీ పక్కన తోలుతున్నారన్నారు. బోగోలు మండలంలో కడనూతల చెరువు నుండి గ్రావెల్ తవ్వుతున్నారని, తహశీల్దార్లు దృష్టికి తీసుకొని వస్తే ఎలక్షన్ పనిపై వచ్చామని గ్రావెల్ పనిపై రాలేదని తెలిపారు. నియోజకవర్గ స్థాయి నాయకులు యథేచ్ఛగా ఇప్పటికి గ్రావెల్ తవ్వుతున్నారని, వీరి వల్లే దళితులు బలైపోతున్నార న్నారు. గ్రావెల్ వల్ల దళితులు చనిపోతే ఆపరిధిలోని తహశీల్దార్ కార్యాలయాల్లోనే పాతిపెడుతామన్నారు. సుధాకర్‌కు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరి తేజ, సాదు ప్రసాద్, దుగ్గిరాల తిరవళ్లూరు, ఆత్మకూరు గోపాల్, రవి, జెడ్డావాసు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-సీతారామపురం

రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు లోక్‌సభ వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డిని ఆదివారం ఆయన కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు, సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి గెలుపుపై చర్చించారు. అనంతరం దుగ్గిరెడ్డి గురవారెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అత్యంత మెజారిటీ వచ్చేలా పని చేయాలని విజయసాయిరెడ్డి సూచించార న్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని అత్యంత ప్రాధాన్యత గల నియోజకవర్గంగా దృష్టిలో పెట్టు కుని అన్నివిధాల రాష్ట్రంలోనే మెరుగైన నియోజక వర్గంగా అభివృద్ధి



చేస్తానని విజయసాయిరెడ్డి హామీనిచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పనులన్నింటినీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వైసిపికి అధికారం వచ్చేలా గ్రామస్థాయి నుండి కృషి చేయాలని తెలిపారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ వైసిపి యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాఫర్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి

మాజీ సర్పంచ్ గాజుల.జాఫర్ సాహెబ్ కుటుంబాన్ని ఎంఎల్ఎ మేకపాటి.చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి.వెంకటరెడ్డి పరామర్శించారు. ఆదివారం స్థానిక పట్టణంలో మాజీ సర్పంచ్ గాజుల.జాఫర్ సాహెబ్ చిన్న కూతురు హజీర టీచర్ ఇటీవల అకాలంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ మేకపాటి.చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి. వెంకటరెడ్డిలు గాజుల.జాఫర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆ కుటుంబ సభ్యుల మృతుకి గల కారణాలను అడిగి



తెలుసుకున్నారు. వారికి మనోధైర్యాన్ని కల్పించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మట్ల లక్ష్మయ్య, గూడూరు.వెంకటేశ్వర్లు, బాబు, అర్షద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి-మర్రిపాడు

భావితరాల భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని మండలాధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 24గ్రామ పంచాయతీల్లో టిడిపి వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని తక్కువ సమయంలో ఎక్కువ గృహాలను సందర్శించి రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు ఎంఎల్ఎ, నెల్లూరు ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతి బిట్టుకో సంవత్సరానికి రూ.15వేలు, దీపం పేరుతో ప్రతీఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా అందజేస్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాలిబోయిన లక్ష్మీ నరసయ్య, శాఖమూరి నారాయణ, ఎస్‌సిసెల్ మండల కార్యవర్గ సభ్యులు పాలెం పోలయ్య, మాజీ ఎంపిపి బంకా సుబ్బారెడ్డి, తలచీరు సుబ్బరాయుడు, కర్రావుల శ్రీనివాసులు యాదవ్, యలగాల వెంకటేశ్వర్లు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శాకాపురి సురేష్, ఐ టీడీపీ కోఆర్డినేటర్లు ఫజుల్లా, మానిష్, కోడూరు బ్రహ్మయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న సంస్థ సభ్యులు

పిల్లలకు భోజనం అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు కె.వి.ఎల్.ఎన్. మూర్తి–వై.కుసుమాంబ దంపతులు వారి మనవడు చిరంజీవి కౌస్తుభ ప్రణీత్. వేటూరి విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ ఆదివారం సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కె వి ఎల్ ఎన్ మూర్తి - వై కుసుమాంబ దంపతులు, సంస్థ సభ్యులు ఎం.అజిత్ బాబు, షేక్ ఖాదర్ భాషా, ఎం.చంద్రశేఖర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.వి.ఎల్.ఎన్.మూర్తి మాట్లాడుతూ తన మనవడు విద్యలో మరింత ఉన్నత స్థితికి చేరుకునేందుకు ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను, మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని ఉద్దేశంతో సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం చేసినట్లు తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను అభినందించారు. సంస్థ సభ్యులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ కె.వి.ఎల్.ఎన్.మూర్తి–వై.కుసుమాంబ వారి మనవడి విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ పేదపిల్లలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని జెండాదిబ్బ గ్రామంలో ఆదివారం టిడిపి నాయకులు నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాబోయే ఎన్నికల్లో అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు గట్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి, విజయ కృష్ణారెడ్డి, వేణు బాల, వెంకట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల తహశీల్దార్‌ల తనిఖీలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని అనంత సాగరం, ఉప్పలపాడు పెట్రోల్ బంకుల్లో, బంగారు దుకాణాల్లో ఆదివారం తహశీల్దార్ నరసింహారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల్లోని రికార్డులను పరిశీలించారు. కొలతల్లో తేడాలు వస్తే కార్య నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంగారు దుకాణాలలో నిర్ణీత ధరలకే అమ్మాలని యాజమాన్యానికి సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి పాల్గొన్నారు.



అనంతసాగరంలో రికార్డులు పరిశీలిస్తున్న తహశీల్దారు నరసింహారావు

ప్రజాశక్తి-సంగం : ఎన్నికల నేపథ్యంలో సంగంలో ఉన్న బంగారు దుకాణాలు, మద్యం షాప్‌లు, పెట్రోల్ బంక్‌లు, కళ్యాణం మండపాలను తహశీల్దార్ రమాదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారికి ఎన్నికల నియమ నిబంధనలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ఎన్నికల కోడ్ అమలును పాటించాలని వారికి సూచించారు. కళ్యాణ మండపాలలో రాజకీయ పార్టీల సమావేశములు నిర్వహించుకోవడానికి అనుమతించ వద్దని యజమానులను ఆదేశించారు. మద్యం దుకాణల్లో ఎవ్వరికి బల్క్ ఆర్డర్‌లో మద్యం సరఫరా చేయరాదని తెలిపారు. అదే విధముగా బంగారు దుకాణలలో పెద్ద మొత్తంలో బంగారును ఇవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ, విఆర్ఒలు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బందికి ఉత్తమ అవార్డులు

ప్రజాశక్తి-ఉదయగిరి

జాతీయ క్షయ వ్యాధి దినోత్సవంలో భాగంగా గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయగిరి సచివాలయం బిట్-1 సిబ్బంది ఉత్తమ అవార్డులు అందు కున్నారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉత్తమ అవార్డులు గ్రహీతలైన గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎం.స్వాతి, ఉదయగిరి సచివాలయం బిట్ -1 ఎఎన్ఎం, ఎమ్‌డి మన్సూర్ అలీ ఆరోగ్య సహాయకులు, అంకమ్మ ఆశా కార్యకర్తలు జిల్లా క్షయ, లెప్రసీ ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.



అవార్డును అందుకుంటున్న సిబ్బంది

మాలేపాటి, వంటేరు సమావేశం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బా నాయుడు, మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డిలు వేమిరెడ్డి కార్యాలయంలో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తాను ఈ కార్యాలయం నుండే పోటీచేసి శాసనసభ్యులుగా గెలవడం జరిగిందని, ఈరోజు తనకు బ్యాక్ టు హోంగా ఉందంటూ జరగబోయే ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా గెలిపించి, జిల్లా ప్రజలకు మేలుచేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. అనంతరం మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాలకు పార్లమెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా వంటేరు వేణుగోపాల్ రెడ్డి రావడం ఆనందంగా ఉందన్నారు.



ఇసుక రీచ్‌లో పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పడమటి కంభంపాడు ఇసుక రీచ్‌ను ఆదివారం తహశీల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో జిల్లా మైనింగ్ అధికారులు, సెబ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీచ్‌ను మైనింగ్ అధికారులు సందర్శించి తవ్వకాలపై నివేదిక ఇవ్వనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఎన్నికల నియమాలు దృష్టిలో ఉంచుకొని రీచ్‌లో ఇసుక సరఫరా నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాశక్తి-సంగం : సంగం ఇసుక రీచ్‌లో విజిలెన్స్, రెవెన్యూ, సెబ్ మైనింగ్ అధికారులు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక రీచ్‌లో



అనంతసాగరంలో ..

యంత్రాలతో అక్రమ తవ్వకాలు జరుపుతున్నారా లేదా అని ఆరా తీశారు. ఆ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, సెబ్ సిఐ యసోధర, మైనింగ్ డి డి, విజిలెన్స్ ఎ డి బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

క్షయ వ్యాధిపై అవగాహన కలిగి, జాగ్రత్తలు వహించాలని పి.హెచ్.పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం జాకీర్ హుస్సేన్ నగర్ లోని రాజేశ్వరి ప్రథమ చికిత్సలయంలో కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ టీబి నివారణ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పి.హెచ్.పి అధ్యక్షులు శాఖవరపు వేణు గోపాల్ మాట్లాడుతూ క్షయ నివారణకు సమిష్టి కృషి అవసర ముందన్నారు. క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలన్నారు. మూడు వారాలపైబడి దగ్గు ఉంటే వైద్యుని సంప్రదించి టి.బి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలన్నారు. అవగాహన లోపం వల్లే చాలామంది క్షయ వ్యాధికి గురవుతున్నారని చెప్పారు. హెచ్ఐవి ఉన్నవారిలో 60 శాతం మంది క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రారంభదశలో ఈ వ్యాధిని గురిస్తే నివారణ సులభతరం అవు తుందన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి ప్రత్యక్ష పర్యవేక్షణలో వ్యాధిగ్రస్తులకు మందులు



మింగిస్తున్నట్లు తెలిపారు. వ్యాధిగ్రస్తులు ఎలాంటి పరిస్థితుల్లో మందులు మధ్యలో మానివేయ రాదన్నారు. అనంతరం టీబీ నివారణే ధ్యేయమంటూ ప్రమాణం చేశారు. పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుమల జయప్రకాష్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, ఉప్పలపాటి రామదాసు, చిట్లూరు వీరయ్య, యు.మాలాద్రి పాల్గొన్నారు.

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా లెప్రసి ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే ఖాదరవల్లి , డిస్టిక్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పెటల్ సర్వీసెస్ డాక్టర్ రమేష్ నాథ్ ఇతర ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా టిబి వ్యాధి గురించి టీబి చికిత్స గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తరువాత క్షేత్రస్థాయిలో క ప్రతిభ కనబరిచిన వారికి అవార్డుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశాలు, ఏఎన్ఎంలు, టీబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

పొదలకూరు : ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలనా దినోత్సవం లో భాగంగా ఆదివారం పొదలకూరులో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ వి నరసింహారావు, డాక్టర్ కె స్రవంతి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఆరోగ్య పర్యవేక్షకులు కె శ్రీనివాసులు, ఎ మస్తాన్ బి, ఆరోగ్య సహాయకులు ఎం వెంకటేశ్వర్లు, ఎ సుందరయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కషి చేసిన పొదలకూరు ఆరోగ్య ఉపకేంద్రం ఆరోగ్య సహాయకురాలు ఎం రాధాకుమారికి, ఎమ్మార్వో కాలనీ ఆశా కార్యకర్త జి సీతలకు ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలనా దినోత్సవంలో భాగంగా పురస్కారాలు అంద చేశారు. జిల్లా టీబీ లెప్రసీ అండ్ ఎయిడ్స్ వ్యాధి నివారణాధికారి డాక్టర్ ఖాదరవల్లి చేతుల మీదుగా వీటిని వీరికి అందించారు. పురస్కారాలు అందుకున్న వీరిని పొదలకూరు వైద్యాధికారులు డాక్టర్ నరసింహారావు, కిరణ్ రిషిత, శ్రీ కావ్య ,స్రవంతిలు, ఆరోగ్య సహాయకులు సాని శివప్రసాద్ లు అభినందించారు.

'కాకాణి' ప్రచారం

ప్రజాశక్తి - వెంకటాచలం

వెంకటాచలం పంచాయతీలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత సర్వేపల్లి క్రాస్ రోడ్ వద్ద జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో భారీ గజమాలతో కాకాణికి స్వాగతం పలికారు. అనంతరం బాణాసంచాలు, పూల వర్షం నడుమ కాకాణి ఎన్నికల ప్రచారం సాగింది. మంత్రి కాకాణి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభు త్వంలో వందల హామీలు ఇచ్చి వాటిని అమలు చేయ కుండా మోసం చేసిన చంద్రబాబు నాయు డును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మరన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆటోలో వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్ర మాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు వివరాల మేరకు తోటపల్లిగూడూరు గమండ్లపాలెంకు చెందిన ఉప్పల మస్తానయ్య, మాధవి దంపతులు తమ బిడ్డలను కోడూరులోని గురుకులంలో విడిచి పెట్టేందుకు తమ ఆటోలో వెళ్తుండగా రోడ్డు మార్జిన్లో ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు మస్తానయ్య, మాధ విలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన ప్రాంతంలో మాదవి మొబైల్, రూ. మూడు వేలు, ఎటిఎం కార్డులు పోయినట్లు బాధి తులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొ న్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లకు ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న బాలికలు ఐదవ తరగతిలో ప్రవేశం పొందుటకు ఆన్‌లైన్‌లో 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కె.పద్మావతి ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీన 5వ తరగతి విద్యార్థులకు జిల్లా కేంద్రంలో జరిగే రాత పరీక్ష ఆధారంగా విద్యార్థులకు వచ్చిన మార్కులలో మెరిట్‌ను పరిగణలోకి తీసుకొని సీట్లు భర్తీ చేయబడతాయన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో ఆదివారం జగనన్న భరోసా రాజన్న గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు కలసి కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఐదు సంవత్సరాలపాటు ప్రజలందరూ మెచ్చేలా జగన్ పరిపాలన చేశారని మరోసారి ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైసిపి నాయకులు ముల్లంగి శ్రీనివాసులు, ఎర్ర ఓబయ్య, పెద్ద మౌలాలి కోరారు. ఎంపిగా విజయసాయి రెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్నింటిలోనూ



బిసిలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా దళితులకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తిరుపత నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, ఎంపిటిసి పగడాల లక్ష్మమ్మ, వైసిపి నాయకులు నాదెల.రమేష్, వరయ్య, మాధవ్, భాషా తదితరులు పాల్గొన్నారు.



వేమిరెడ్డి దంపతులకు సంఘీభావం

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

కోవూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి సంఘీభావం తెలుపుతూ టిడిపి జిల్లా మైనారిటీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి షేక్ ఇంతియాజ్ మైనార్టీ నేతలతో కలిసి ఇందుకూరుపేటలోని వారి నివాసం నుండి ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం వేమిరెడ్డి దంపతులను కలిసి శాలువాలు, బొకేలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, మైనార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

డి.ఆర్. విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో డి.ఆర్. పేరమీద 70మంది నిరుపేద వృద్ధులకు రూ.70 వేలు విలువ చేసే బియ్యం, సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ కృష్ణమూర్తి, విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్ పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణ బుడంగుంట గిరిజన కాలనీలోని గిరిజనులకు రెండు అరల స్టీల్ క్యారేజ్ బాక్సులతోపాటు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా మాట్లాడుతూ తన చిననాటి స్నేహితులు అయిన తటవర్తి. హజరత్, దొరబాబుల సహకారంతో వారి తల్లి తటవర్తి. హాజరత్తమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా నిరుపేదలకు చేయూతనందించడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతిఒక్కరూ ఇలాగే నిరుపేదలకు సాయమందిం చాలన్నారు. కార్యక్రమంలో వారి కుమారులు, స్నేహితులు సేవలందించారు.

మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గౌరవరం గ్రామంలో స్పెషల్ క్యాంప్‌లో భాగంగా ఏడవ రోజు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడవ రోజు స్పెషల్ క్యాంపులో భాగంగా ముగింపు రోజు గౌరవరం గ్రామంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు అండగా లీగల్‌సెల్

ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ లీగల్‌సెల్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు రామారావు తెలిపారు. ఆదివారం మండలంలో పర్యటించిన ఆయన సీతారామపురంలో టిడిపి నాయకులతో సమావేశమై మాట్లాడారు. టిడిపి నాయకులకు, కార్యాకర్తలకు వైసిపి ప్రభుత్వం ఎలాంటి ఇబ్బంది కలిగించినా పరిష్కరించడానికి టిడిపి లీగల్‌సెల్ కమిటీ సిద్ధంగా ఉందన్నారు. టిడిపి మండల నాయకుడు గాజులపల్లి చంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, షేక్ బాబు, రఘు, బండి రవి పాల్గొన్నారు.

'సోమిరెడ్డి' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రానున్న ఎన్నికల్లో రాష్టంలో అధికారంలోకి వచ్చేది టీడీపీ, బీజేపీ, జనసేన కూటమేనని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సోమిరెడ్డి తోటపల్లిగూడూరు మండలం మల్లిఖార్జునపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు తాళ్లూరు వెంకట రమణ, జీవరత్నంల పర్యవేక్షణలో ప్రచారం జరిగింది. సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోడలుశృతిరెడ్డి ఉన్నారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారి తనిఖీలు

ప్రజాశక్తి -పొదలకూరు

సర్వేపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన ఓబులేసు ఆదివారం పట్టణంలోని కుదువ వ్యాపార స్తులను, ప్రభుత్వ బ్రాందీ షాపులను, కళ్యాణ మండపాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల నియమ నిబంధనలు అందరూ పాటించాలని, లేనియెడల శాఖా పరమైన చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే మద్యం విక్రయం జరపాలని, అదేవిధంగా రికార్డులను జాగ్రత్తగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. రాజకీయాలకు సంబంధించి ఫంక్షన్ నిర్వహించిన యెడల అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలని నిర్వాహకులకు సూచించారు. కుదువ వ్యాపార స్తులు తప్పనిసరిగా రికార్డులు నమోదు చేయాలని కోరారు. తహాశీల్దార్ వీర వసంత రావు, వీఆర్వోలు ఉన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి -పొదలకూరు :పొదలకూరు మండలం తాటిపర్తిలో రుక్మిణీ సమేత పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన నెల్లూరు జిల్లా స్థాయి పండరి భజన పోటీల్లో భజన గురువు ఆదూరుపల్లి చీర్ల శ్రీనివాసులు యాదవ్ బృం దానికి మొదటి బహుమతి లభించింది. మహిళా కోలాటంలో గంగిరెడ్డి బందం (పొదలకూరు)విజేతగా నిలిచారు. చెక్కభజనలో రవీంద్ర రెడ్డి బందం (నెల్లూరు) విజయం సాధించారు. గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు ఆదివారం ఘనంగా సన్మానించి, నగదు బహుమతులు అందించారు. అనంతరం రుక్మిణీ సమేత పాండురంగస్వామి కల్యాణం కనులు పండుగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణం, భజన పోటీలను తిలకించారు. భజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి పట్టణంలోని ప్రముఖ ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కె.డాక్టర్ ఆనంద్ కుమార్ సహకారంతో 22, 23, 24 తేదీలలో కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవస్థానం దగ్గర కొండ కింద మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో అపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని తమకు సహకరించిన పి.ఎమ్.పి. వైద్యులు పి.వి.రవణయ్య, ఒ.మస్థానయ్య, దయాకర్, టైం టు హెల్ప్ ట్రస్ట్ రమేష్, హాస్పిటల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. రవణయ్య మాట్లాడుతూ ప్రతియేటా 3 రోజులపాటు ఉచితంగా నిర్వహిస్తున్న డాక్టర్ ఆనంద్ కుమార్‌ను అభినందించారు.

విద్యుత్‌షాక్‌తో సర్వేయర్ మృతి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని వెంకటరెడ్డిపల్లె పొలంలో మోటర్ రిపేరు పనులు చేస్తూ విద్యుత్‌షాక్‌తో కామిరెడ్డిపాడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్ కేత విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సర్వేయర్ మృతిపై తహాశీల్దార్ నరసింహారావు, డిప్యూటీ తహాశీల్దార్ గిరీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్, సచివాలయ ఉద్యోగులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లికి చెందిన దేవరాల గంగాధర్, ఆరవీడు గ్రామానికి చెందిన గోగిరెడ్డి పెంచల్ రెడ్డి, నరేష్, ఉల్లగంటి శ్రీనివాసులు రెడ్డి ఆదివారం ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రూ.10వేలు అంజేత

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని పొలంగారిపల్లి గ్రామంలో కోనేటి వెంకటయ్య, లక్ష్మమ్మ కుమారుడు కోనేటి తిరుపతికి పదివేల రూపాయల పెళ్లికానుక నగదును మండల టిడిపి నాయకుడు చింతల శ్రీనివాసులు అందజేశాడు. మండలంలోని పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. సర్పంచ్ ముత్తురు వెంకటసుబ్బయ్య, మండల నాయకులు చెన్నకేశవులు, గాజులపల్లి చంద్రరెడ్డి, జాషువా, రమణారెడ్డి, అబ్రహం, సుమన్, ఆలూరు శ్రీనివాసులు, రఘురామయ్య పాల్గొన్నారు.